# పరోక్షము-సమక్షము

ఇల్లిందల సరస్వతీదేవి

వేణీరావు, హనుమాయమ్మ, నేను ఎట్లాగో అవస్థపడి కలకత్తా మెయిలు అందుకున్నాము. టికెట్లు ఎంత ముందుగా తెప్పించుకొన్నా - మేము బయలుదేరిన సమయాన్నిబట్టి రైలుఅందుతుందని అనుకోలేదు. రాత్రిపూట చిన్నచిన్న స్టేషనులలో పెద్ద తరగతుల పెట్టెల తలుపులను తెరపించేలోపల రైలు కదులుతూ ఉంటుంది గార్డుచేసిన హంగామాతో మేము ఎట్లాగో ఎక్కటము జరిగింది రిజర్వు చేసుకోలేకపోయినా ప్రయాణీకులు హాయిగా కాళ్లు చాపుకొని నిద్ర పోతున్నారు. చొరవ చేసుకోలేని మేము ముగ్గురము మాపెట్టెమీద కూర్చున్నాము. ప్రయాణీకుల సౌకర్యార్థము కాబోలు దీపము ఆర్పివేయబడ్డది.

ఒకస్టేషను దాటినతరువాత - వేణీరావు నా చేతిమీదతట్టి "ఆమూలగా - పైబర్తుమీదనుంచి వినబడుతున్న మాటలను ఆలకించు" అన్నది.

"ఈరోజుల్లో సంఘసేవ చేయనిఆడవాళ్లు ఉన్నారంటారా? చేతిసంచులతో ఎక్కడచూసినావాళ్లేనంటే నమ్ముతారో - లేదో!"

ఆ కంఠస్వరముఆగకముందే రెండుమూడు గొంతులు పెద్దగా నవ్వాయి.

వాళ్లపోకులనుగురించి చెప్పాలంటే ఎన్నిరోజులయినా చాలవనుకోండి. మనము ఎంత తలవంచుకొన్నా - వాళ్లే పలకరించి మాట కలుపుతారు. - నాకు వాళ్ల మొగుళ్లను తలుచుకుంటే విపరీతమైన జాలి కలుగుతూ ఉంటుంది."

విన్నవాళ్ళంతా తన ధోరణికి మెచ్చి అభినందన పూర్వకముగా నవ్వుతారని కాబోలు కాసేపు ఆగినట్లున్నాడు.

"మీకు అనుభవము ఉన్నదో లేదో - నలుగురు ఆడవాళ్లు ఉంటారు - ఒకరితో మాట్లాడుతూఉంటే మరొకరికి కోపము. విధీ విసుగులేకుండా వాగుడుతూ ఉంటేనే వాళ్ళు మనుష్యులనుకోండి."

అతడికి ప్రోత్సాహకరముగా ఈసారి నవ్వులు బాగా వినిపించాయి.

"ఏమిటో - పిల్లల తండ్రులను చూస్తే నాకు విపరీతమైన జాలి: ఎందుకో! మీకో తమాషా సంగతి చెప్తాను వినండి. ఈ రోజుల్లో మనమడిని ఎత్తుకుంటూ కూడా ఆడవాళ్ళు పౌడరు పూసుకుంటున్నారు. ఈ సంగతి తెలుసునా?"

ఈసారి సుమారు పదిగొంతులు కలిసి నవ్వినట్లే నవ్వాయి. అప్పుడు వేణీరావు ముఖము వెలుతురులో చూడగలిగితే ఎంత ఎర్రబడ్డదో తెలిసేది. మా హనుమాయమ్మకు నిద్రే సరిపోయింది.

తరువాత మాకు మాటలు సరిగా వినబడలేదు కాని అప్పుడప్పుడు నవ్వులు మాత్రము వినబడుతూ వచ్చాయి. తెల్లవార వచ్చింది. మెయిలు వేగము రాత్రికంటె కొస్త తగ్గినట్లనిపించింది. రైలు ఆగగానే మేము పెట్టెను కొస్త ప్రక్కకు జరిపి కూర్చున్నాము.

అయిదారుగురు గబగబా తోసుకుంటూ లోపలికి వచ్చారు. మాకు వెనుకగా ఉన్న బర్తుదగ్గరగా నిలబడి "ఆయన ఇంకా లేవనట్లున్నారు. కాసేపు నిలబడదామా పోనీ-" అనుకుంటున్నారు. ఈ సందడికి ఆయన లేవనే లేచాడు. ఎన్ని రకముల అభినందనాలో - ఎన్ని పూలహారాలో లెక్క లేదు. వాళ్ల ఆనందోత్సాహాలతో ఆయనకు ఊపిరి సలుపలేదు. అయినా చిరునవ్వుతో అన్నీ స్వీకరిస్తున్నాడు. వాళ్ళు స్పెన్సరు కాఫీ బిస్కట్లు యిచ్చారు. ఆ స్టేషనులో దొరకే పత్రికలన్నీ ఆయనకు కొని యిచ్చారు. ఆయన "వద్దు! నాకెందుకు ఇవన్నీ?" అంటూనే రైలుదిగి - ప్లాటుఫారముమీద నిలబడి వాళ్లు ఫోటో తీస్తామనగానే పూలహారాలు జరీకండువా సర్దుకొన్నాడు!

ఇంత హడావడి ఏమిటా అని కనుక్కుంటే ఆయనట - ఒక సినిమా నటుడట!

ఏలూరు స్టేషను వచ్చేసరికి బండి లేటు అయిందేమో ఎనిమిదిన్నర కావచ్చింది.

అప్పటికి ప్రయాణీకులు చాలావరకు దిగిపోయారు. పైబర్తులమీద ఉన్న వారందరూ క్రిందికి దిగారు.

మేము మాటల సందడిలో రైలు నాలుగు స్టేషనులు దాటటము గమనించనేలేదు.

అంతలో ఒక యువకుడు కూర్చున్నస్థలములోనుంచి లేచివచ్చి, మా కెదురుగా కూర్చుని, ఇంగ్లీషు డైజెస్టు చదవటము మొదలుపెట్టాడు. కొంతసేపటికిగాని అతడు సరిగా చదవటము లేదని మేము కనుక్కోలేకపోయాము. మాలోకి కొస్త చూడటానికి భాగుండేది హనుమాయమ్మ. నాలుగేళ్లు పెద్దదయినా పాపులముందర నిలబెట్టబడిన బొమ్మలా అలంకరించికొనేది వేణీరావు.

"నమస్కారమండీ అన్నాడా యువకుడు, మావైపు తిరిగి. నేను ఆ నమస్కారము 'ఎవరికో' అనుకున్నాను. హనుమాయమ్మ తనకేమోనని సందేహమైనాపడగు. వేణీరావు అందుకున్నది.


"సమితికి చాలామంది సభ్యులున్నారా? మీరు ఆర్గనైజరులా?" అడిగాడు కుతూహలముతో.



ఛాంపియన్
&
అశోక్
కలములు
అందరు కోరునవి
ఉత్తమమైన పనితనంతో
పూర్తిగా గ్యారంటీగల
కలము.
★
తయారుచేయువారు:
గుజరాత్
ఇండస్ట్రీస్
లాహార్ భాల్
లాల్జీ మాన్షన్ బిల్డింగు,
బొంబాయి-2.
కలముల వర్తకులందరి వద్ద,
స్టోర్సులలోను లభించును

## పరోక్షము - సమక్షము

అతడు దేనినిగురించి అడుగుతున్నాడో బోయాము. వేణీరావు జవా బిచ్చింది.
తెలియక నేనూ హనుమాయమ్మ తెల్ల "వెయ్యిమందివరకు సభ్యు లున్నారు.



వీళ్లిద్దరు కార్యనిర్వాహకవర్గసభ్యురాండ్రు. నేను కార్యదర్శినిని."

అతడు అందుకు తన సంతోషాన్ని తెలుపుతూ ఆ సమితిరిపోర్టు, నియమావళి ఇమ్మని అడిగాడు. ప్రస్తుతము అవి తనదగ్గర లేవని చెప్పుతూ - అనాధ శరణాలయము, హిందీ క్లాసులు, వయోజన పాఠశాల, చేతిపనులు, బాలెంతల వైద్యశాల ఏకధాటీగా నడుపబడుతున్నాయని వేణీరావు అనర్గళముగా చెప్పేసింది. అతడు వాటివివరాలను ఫోటోలను యిమ్మంటున్నాడు. ఆమె వెళ్లి పంపుతానన్నది. తన చిరునామా తెలపటానికి అతడు ఒక కార్డు ఇచ్చాడు. ప్రసన్న వదనముతో వేణీరావు అందుకొని తన సంచీలో పెట్టుకొన్నది.

"ఇప్పుడు స్త్రీలల్లో కూడా త్యాగమూర్తులు ఉద్భవిస్తున్నారు. సమాజసేవను రాండ్రంటే నాకెంతో గౌరవము. మీకు ఎంతసామర్థ్యము లేకపోతే మీ యిళ్లతో పాటు సంఘాన్ని దిద్దగలుగుతారు! ఒక్కొక్క ఊళ్లో ఎంత సోషల్ సర్వీసు చేస్తున్నారంటారు స్త్రీలు? ప్రతిశాఖ యంత్రములా నడుపబడుతున్నది. నావిచారమంతా ఒక్క దానికే - ఏమిటంటే - మన సంఘము ఉన్నదే - అది స్త్రీ మూర్తి విలువలను ఇంకా గ్రహించలేకపోతున్నది. మిమ్మల్ని కలుసుకున్ననే భాగ్యము నాకు కలిగినందుకు చాలా సంతోషము. నమస్కారము. వెళ్లివస్తాను" అంటూ అతడు రైలుదిగి వెళ్లిపోయాడు.

రైలు కదిలేవరకూ నిగ్రహించుకొని-ఈ నాటకమంతా ఏమిటంటే - వేణీరావు తన పెట్టెకు అంటించిన "మహిళాసమితి" అనే కాగితము చూపించింది. అప్పటికీ నాకు అర్థము కాకపోయింది.

"ఈ కార్డు చూడు. అతడొక పత్రికా విలేఖరట!" అంటూ ఒక కార్డు నా చేతి కిచ్చింది. "రాత్రంతా మాట్లాడిన అగొంతు విన్నావుకదా. ఆ మాత్రము కంఠస్వరము గుర్తించలేవూ?" అన్నది వేణీరావు నా ముఖము చూస్తూ. నేను తెల్లబోయాను.

ఆమె వాక్యము పూర్తిచేయక ముందే మేము దిగివలసిన స్టేషను వచ్చింది. దిగిన తరువాత నేను అతడిని గురించే ఆలోచిస్తున్నాను - 'ఆ నటుడికి సన్మానము చేసిన వాళ్లలో ఈ విలేఖరి కూడా ఉన్నాడా - లేక గుంపులో ఎక్కడైనా ఉన్నాడా? విలేఖరి కనుక తప్పకుండా ఎక్కడో ఉండే ఉంటాడు' అని సమాధానపడ్డాను. అంతలో వేణీరావు కూలివాడికి పెట్టెను తీసుకొని రమ్మని చెప్పుతూ "అతడెంత పత్రికా విలేఖరో నేనంత సంఘ సేవకురాలిని!" అని పెట్టెకు అంటించిన చీటీ కాస్తా లాగిపారేసింది. ★